
నవభూమి
నల్లగొండ
అనుబంధం
14 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in



# అరకొర వసతుల మధ్య చదువులు




**రామన్నపేట, నవభూమి :** గురుకుల పాఠశాల అంటేనే తల్లిదండ్రులకు ఓ నమ్మకం. అందులో విద్యార్థులకు అన్ని రకాల వసతులు, నాణ్యమైన విద్య అందుతుందని వారు భావిస్తుంటారు. అందుకు భిన్నంగా గురుకులంలోనూ విద్యార్థులకు అరకొర వసతులే అందితే విద్యార్థు లు ఇబ్బందులు పడుతుండడంతో పాటు ఈ విషయం తెలిసిన విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఒకింత ఆందోళన. రామన్నపేట మండలంలోని జనంపల్లి గురుకుల బాలికల విద్యాలంలో సమస్యలపై కథనం..రామన్నపేట మండలంలోని జనపంల్లి బాలికల గురుకుల పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 23 సంవత్సరాల క్రితం 10ఎకరాల విస్తీర్ణంలో కోటి రూపాయల వ్యయంతో పాఠశాల భవనాన్ని నిర్మించారు. 385 మంది విద్యార్థులకు వసతులు కల్పించేలా భవనాన్ని నిర్మించారు. ఇందులో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు డార్మెంటరీ, తరగతి గదులు, మరుగుదొడ్ల వసతి కల్పించారు. 2017లో ప్రభుత్వం నూతనంగా పాఠశాలను జూనియర్ కళాశాలగా 680 మంది విద్యార్థుల సంఖ్యకు అప్‌గ్రేడ్ చేశారు. కానీ ప్రస్తుతం 585 మంది విద్యను అభ్యసిస్తున్నారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు, డార్మెంటరీ, మరుగుదొడ్లు తదితర వసతులు కల్పించలేదు. దీంతో విద్యార్థులు మరుగుదొడ్లు, స్నానపు గదులు సరిపడా లేక ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. పడుకోవడానికి బెడ్స్ లేక తరగతి గదుల్లోనే నేలపై నిద్రించాల్సిన పరిస్థితి నెలకొంది.రెగ్యులర్ ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు..పాఠశాల, కళాశాలలో మొత్తం 21 మంది ఉపాధ్యాయులకు కేవలం 10మంది మాత్రమే రెగ్యులర్ ఉపాధ్యాయులు, 11మంది గెస్ట్ ఫ్యాకల్టీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. అందులో భాగంగా ఇంటర్మీడియట్ 8 మంది గెస్ట్ అధ్యాపకులు పనిచేస్తున్నారు. పాఠశాల, కళాశాలలో మొత్తం 16 తరగతి గదులకు గానూ 10 గదులు మాత్రమే ఉన్నాయి. ఇంటర్ తరగతులు కూడా పాఠశాల గదుల్లోనే కొనసాగుతున్నాయి.తాగునీటి సమస్య పాఠశాలలో నీటి సౌకర్యం కొరకు 19 గొట్టపుబావులు వేయగా నీళ్లు లేక 18 ఎండిపోయాయి. ఒక్క బోరుబావి నీళ్లతో పాటు, మిషనభగీరథ నీటితోనే విద్యార్థులు తమ సౌకర్యాలు సరిపుచ్చుకోవాల్సి వస్తోంది. దీంతో స్నానాలకు, మరుగుదొడ్లకు వెళ్లాలంటే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో తరగతి గదులకు మరుగుదొడ్లు దూరంగా నిర్మించడంతో రాత్రివేళలో విద్యార్థులు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. కోతుల బెడద వల్ల విద్యార్థులకు అనేక సార్లు గాయాలపాలవుతున్నారు. నీటి సమస్య తీర్చుడానికి ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించాలని పలుమార్లు గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులకు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కరించలేదన్నారు. ఇటీవల ప్రిన్సిపాల్ రాజా గురుకులంలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి సమావేవాలు ఎందుకు పెట్టడం లేదని, గురుకులంలో విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించగా ప్రిన్సిపాల్ సరైన సమాధానం చెప్పకపోవడంతో నిరసిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ విషయమై వెంటనే స్పందించిన కలెక్టర్ పాఠశాలను సందర్శించి నేరుగా విద్యార్థులతో సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఉచిత వైద్య శిబిరం, పారిశుధ్యం, కోతుల బెడద నివారణకు సోలార్ సిస్టం, నీటి సౌకర్యం, డార్మెటరీ నిర్మాణ పనులు చేపడుతున్నారు.పైఅధికారులకు నివేదిక పంపినా పట్టించుకోవడం లేదు నాపై కొంత మంది కావాలనే వ్యక్తిగత తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. వీరు చేసిన ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదు. విద్యార్థులు నీటి తదితర సమస్యలు తీర్చుడానికి పైఅధికారులకు నివేదికలు పంపినా పట్టించుకోవడం లేదు.-రాజా, ప్రిన్సిపాల్ గురుకులంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి పిల్లల ఆరోగ్య సమస్యలను ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదు. అస్వస్తతకు పాఠశాలకు వచ్చి పిల్లలను తీసుకోవాల్సి వస్తోంది. చర్మ వ్యాధులు వస్తున్నా తల్లిదండ్రులకు చెప్పడం లేదు. శానిటేషన అస్థవ్యస్తంగా ఉంది.



## మండల ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే తెలపాలి

# పెద్దగట్టు జాతరకు పటిష్ట బందోబస్తు



**సూర్యాపేట, నవభూమి :** దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి(పెద్దగట్టు) జాతరకు పోలీ స్‌శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. బుధవారం చివ్వెంల మండల పరిధిలోని దురాజ్‌పల్లి లింగమంతుల (పెద్దగట్టు) స్వామి ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దగట్టు జాతర ఈనెల 16 నుంచి ప్రారంభమవుతుందని, అందుకు 2వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 68 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా, మహిళల రక్షణకు షీటీమ్స్ సిబ్బందిని నియమించామన్నారు. దొంగతనాల నివారణకు పోలీస్ స్పెషల్ టీమ్స్, సెంట్రల్ క్రైం స్టేషన్ సిబ్బంది, టెక్నికల్ టీంలు, క్రైం కంట్రోల్‌టీంలు ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక టీంలు మఫ్టీలో తిరుగుతూ అనుమానితులను, కొత్తగా తిరిగే వ్యక్తులను గుర్తించి దొంగతనాల నివారణకు కృషి చేస్తాయన్నారు. జాతర ప్రాంగణంలో బెట్టింగులు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 16వ తేదీ తెల్లవారుజాము నుంచి జాతీయరహదారి 65పై వాహనాలను మళ్లిస్తామన్నారు. జాతరకు వచ్చే భక్తుల వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలు కేటాయించామన్నారు. సిబ్బందికి వసతి, జాతరకు వచ్చి పోయే మార్గాలు, బార్‌కేడ్లు ఏర్పాట్లు చేశామన్నారు. హైదరాబాద్-విజయవాడకు వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి, నల్లగొండ మీదుగా మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ వైపు మళ్లిస్తున్నామన్నారు. విజయవాడ-హైదరాబాద్ వాహనాలను కోదాడ, హుజూర్‌నగర్ మీదుగా మిర్యాలగూడ, నల్లగొండ వైపునకు మళ్లిస్తామన్నారు. జాతర ప్రదేశాల్లో పోలీస్ కంట్రోల్‌రూం, హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. జాతరలో మహిళలతో ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా తప్పిపోతే కంట్రోల్‌రూం ద్వారా సహాయం పొందవచ్చున్నారు. చెరువు నిండా నీరు ఉన్నందున అటుగా ఎవ్వరూ వెళ్లకుండా బారీకేడ్లు ఏర్పాటు చేశామన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, సీఐలు రాజశేఖర్, శ్రీను, రఘువీర్, వీరరాఘవులు, ఎస్‌ఐలు మహేశ్వర్, సాయిరాం, శ్రీకాంత్, బాలునాయక్, వీరయ్య, తదితరులు ఉన్నారు.రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసులు ప్రతిభ చాటడం అభినందనీయమని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో జిల్లాకు చెందిన మహిళా పోలీసులు కబడ్డీ, వాలీబాల్‌లో ప్రతిభ చాటి ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వారిని ఎస్పీ అభినందించారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

### ప్రారంభించిన ఎస్సై అనిల్ రెడ్డి



**కోదాడ ఫిబ్రవరి 13(నవభూమి ప్రతినిది)** లింగమంతుల జాతర సందర్భంగా మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం లో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి క్రికెట్ ఆడుతూ అందరిని అలరించారు. ఆటలు ఆడడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. ఇటువంటి టోర్నమెంట్ లు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యరమాల బెంజిమెన్, మేకల కోటేశ్వరరావు, కునుగుంట్ల రవికుమార్, కోళ్లూరి రామారావు, బోయిళ్ళ ఈశ్వర్, నారాయణ, భిక్షు యాదవ్, పెద్దబ్బాయి, పాల సైదులు, యరమాల శ్రీను, మోరు గోపి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో ప్రత్యేక పూజలు





**కోదాడ ఫిబ్రవరి13 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామ పరిధిలో ఉన్న సాయి మందిరంలో ఐత వెంకప్ప నాయుడు అనూష దంపతుల కుమారుడు కుషాల్ చౌదరి జన్మదిన వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కుశాల్ చౌదరి తల్లిదండ్రుల తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అక్క జాన్వీ చౌదరి, కంచర్ల లక్ష్మి, మహేందర్, దేవాలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, అర్చకులు సాయి శర్మ, రమాదేవి భక్తులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటడం అభినందనీయం

**కోదాడ ఫిబ్రవరి 13 (నవభూమి ప్రతినిది)** జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటడం అభినందనీయమని మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్ 2025, లో 95.37% సాధించిన గణపవరం గ్రామానికి చెందిన కొల్లిశెట్టి వంశీ నీ అభినందిస్తూ మాట్లాడారు. ఇంకా ఎన్నో విజయాలు అందుకొని గ్రామానికి వారి తల్లిదండ్రులకీ మంచి గౌరవాన్ని తేవాలని కోరుకుంటూ హృదయపూర్వక ధన్యవాధాలు తెలియజేశారు



### మండల ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై

# అభ్యంతరాలుంటే తెలపాలి

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 13:-** ఎంపీటీసీ జెడ్పిటిసి- 2025 ఎన్నికలు నిర్వహించుట కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు జాబితా ఈ నెల 11న పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ 14వరకు తీసుకోబడునని, స్వీకరించిన అభ్యంతరాలు, సలహా సూచనలు పరిష్కరించబడుతాయని ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ తెలిపారు. మండల స్థాయి జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అధ్యక్షులతో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం మిర్యాలగూడ సమావేశంలో జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అధ్యక్షులు ఉపస్థితయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 19 ఎంపీటీసీ స్థానాలున్నాయని అందులో 27,488 మంది పురుషులు, 28,467 మంది స్త్రీలు, 7 ఇతరులు మొత్తం 55,962 మంది ఓటర్లు నమోదు అయ్యారన్నారు. మిర్యాలగూడ మండలంలో మొత్తం 99 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. 2019- ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు 104 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడినవి. ప్రస్తుతం ఒక పోలింగ్ కేంద్రంలో 750 ఓట్ల వరకు ఏర్పాటు చేస్వామిని ఇందులో భాగంగా వెంకటాద్రిపాలెం- 1లో 2, వెంకటాద్రిపాలెం- 2లో 3, తుంగపహడు 3, కొత్తగూడెం 2, హట్య తండా 1, బాదలాపురం 1, జేత్యతాండ 1 చొప్పున ఏర్పాటుచేసి ఏడు పోలింగ్ కేంద్రాలు అదే గ్రామంలోని ఇతర పోలింగ్ కేంద్రాలలో కలిపామన్నారు. జంకుతాండ యందు ఓటర్ల సంఖ్య పెరిగినందుకు రెండు పోలింగ్ కేంద్రములు అదనంగా ఏర్పాటు చేశామన్నారు. 400 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 8,401 నుండి 500 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 18, 501 నుండి 750 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 73, మొత్తం 99 ఏర్పాటు చేశామన్నారు. 2025 ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రములపై ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. ఇంతవరకు ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె.బసవయ్యగౌడ్, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవినాయక్, ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వస్కుల మట్టయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం. సైదయ్య యాదవ్ లు పాల్గొన్నారు.


ఎంపీడీఓ శర్మ

# టోల్ చెల్లించవద్దు..తోలు తిరగలేద్దాం

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 13:-** కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారి పై మిర్యాలగూడ మండలం ఆలగడప టోల్ వసూల్ అన్యాయ మైనది శాస్త్రీ యమైనది కాదు కోదాడ బిఖమ్మం రహదారి విస్తరణ చేపట్టిన ఆధాని కంపెనీ కోసం కానీ డబ్బులు వసూలు చేయడానికి పనులు పూర్తి కాకున్నా దొడ్డి దారీలో అక్కడ టోల్ వసూల్ చేస్తూ వాళ్ళ అండతో ఆలగడపలో అక్రమంగా పైరవి ద్వారా పలుకుబడితో కొందరు అధికారులు నాయకులు గుత్తేదారులు కలిసి ఆడుతున్న నాటకమనీ మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో పలువురు అన్నారు. పనులు పూర్తి కాలేదు కాబట్టి ఆలగడప టోల్ ఎవరు కట్టొద్దు 20 కి. మీ పరిధిలో వున్నవాళ్లు అసలు కట్టొద్దన్నారు. వాళ్ళు నెలకు 365 కట్టమన్నా కట్టొద్దు న్యాయస్థానం ఆశ్రయించాలన్నారు. ఎంత మాత్రం జాతీయ రహదారి కాదు కేవలం జడ్చర్ల భద్రాచలం లింక్ రోడ్డు మాత్రమే ఇప్పుడు ఈ దారిలో తిరుగుతున్న వాళ్లంతా రహదారి పక్కన వున్న గ్రామాల వాళ్లే వీళ్లకు అది వర్తించదన్నారు. ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రతిఘటీంచాలన్నారు. పోరాడుదాం రండి పోయేదేమి లేదు టోల్ తప్ప. దేశంలో దాదాపు వెయ్యి టోల్ గేట్లున్న 2023-24 లో 55,844 కోట్లు టోల్ వసూలు అయినట్లు నితిన్ గడ్కరీ రాజ్యసభలోనే వెల్లడించారన్నారు. అప్పుడు 933 టోలగేట్లు మాత్రమే వున్నాయన్నారు. ఈ టోల్ వసూల్ లెక్కలు అనేవి ఎవరు నిజాలు చెప్పరు. అసలు పారదర్శకత ఉండదు.. వసూళు అనేవి నిజాయితి గా జరగడం లేదు. మనం వాహనాలు కొనేటప్పుడే రోడ్డు టాక్స్ కడుతున్నాం. డీజిల్, పెట్రోల్ ధరలు ప్రతి ఏడు విపరీతంగా పెరుగుతున్నాయి. టోలగేట్ల దగ్గర వాహనాలు ఆపడం వలన టోల్ గెట్ వసూలు అయ్యే ఈ 60 వేల కోట్ల టోల్ కంటె ఎక్కువన్నారు. విపరీతమైన కార్బన్ ఉద్గారాలు గాలిలో కలిసి వాతావరణంలో విపరీతమైన వేడికి కారణం అవుతున్నాయన్నారు. ఎందుకంటే ప్రతి టోల్ ప్లాజా దగ్గర ఆగుతున్న వెహికల్స్ విడుదల చేసే కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ ఔత్కారాలు వాతావరణ కాలుష్యానికి కారణం అవుతున్నాయన్నారు. అంతేకాకుండా ఇలా టోల్ ప్లాజా దగ్గర సగటున ప్రతి వెహికల్ 30 సెకండ్ల నుండి రెండు నిమిషాల వరకు ఐడిల్ గా నిలబడడం వలన వృధా అవుతున్న పెట్రోల్ డీజిల్ విలువలు ఈ 60 వేల కోట్ల కంటే ఎన్నో రెట్లు ఎక్కువన్నారు. టోల్ కంపెనీల లెక్కలు లు ఎవరు ఎంత నిజాయితీగా చేస్తున్నారన్నారు. అనేది ఎవరికి తెలియదు టోల్ కంపెనీలు ఎంత ఆదాయం ప్రభుత్వనికి ఇస్తున్నారు, ఎంత ఆదాయం పన్ను కడుతున్నారు. అనేదానికి ఎక్కడ కూడా సరైన నిర్ధారణ లేదనీ ఇదో అతి పెద్ద మాఫియా అన్నారు. టోల్ వల్ల దూర ప్రయాణికులకు విపరీతమైన సమయం వృధా అవుతుందన్నారు. ప్రతి టోల్ దగ్గర ఆగే వాహనాల వృధా చేస్తున్న పెట్రోల్, డీజిల్ విలువలు కనుక లెక్క కడితే ఇది 60 వేల కోట్ల కంటే ఇంకా ఎక్కువ టోల్ ఎత్తివేయడం మూలాన కార్బన్ మోనాక్సైడ్ విడుదల కాలుష్యాన్ని విపరీతంగా తగ్గిస్తుందనీ టోళ్లు ఎత్తివేయాలన్నారు. రహదారుల నిర్మాణం, విస్తరణ పేరుతో దేశ వ్యాప్తంగా జరుగుతున్న పనుల్లో అధికవ్యయం, దుబార ఖర్చు ఉదా హరణకు చాలా చోట్ల కట్టే బస్టాప్ లు డివైడర్లు పక్కన కట్టే బరికేలేరన్నారు. ఇలా చాలా డబ్బు చేతులు మారూతున్నాయి పైస్థాయి అధికారులు, రాజకీయనాయకులు, గుత్తే దారులు బాగు పడుతున్నారు తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. దీనితో పాలకులు ఎవరు వచ్చినా దోచుకు%శీ%టునారన్నారు. సమావేశంలో మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, ధైద నాగయ్యా, మీర్జా బుచ్చిరెడ్డి, రామన్న, మహేష్, పట్టేటి వెంకన్న, రమేష్ సైదులు వంశీ పాల్గొన్నారు.


అఖిలపక్ష సమావేశం

# ఘనంగా శెట్టి సురేష్ నాయుడు జన్మదిన వేడుకలు





**కోదాడ ఫిబ్రవరి 13(నవభూమి ప్రతినిధి)** పట్టణ పరిధిలోని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కూచిపూడి గ్రామ మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు జన్మదిన వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో యువకులు, మిత్రులు, బంధువులు ఘనంగా మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాధరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ నబి, ముత్తవరపు రమేష్, అంబడిపూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిఫ్ట్ పథకాన్ని ఆంక్షలు లేకుండా కొనసాగించాలి

## పార్టీ నాయకులు చింతకింది కిరణ్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ఫిబ్రవరి 13** గత ప్రభుత్వంలో జియో టాబు కలిగిన వ్యక్తి కింద ఇద్దరు అనుసంధానంగా డబ్బులు జమ చేసుకోవడం జరిగినది.ప్రస్తుత ప్రభుత్వం జియో ట్యాగు కలిగి ఉన్నటువంటి అనుసంధానంగా ఒకరికి అవకాశం కల్పిస్తుంది.మరియు రెండు నెలలకోసారి ఎంక్వయిరీ అంటూ కార్మికులను భయోందోళనకు గురిచేస్తున్నారు.అందుకు నిరసనగా ఈరోజు పోచంపల్లి లో ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి మద్దతుగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నల్ల లక్ష్మణ్ గారు రావడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండు ప్రవీణ్ గారు సిద్దుల ప్రభాకర్ గారు మరియు చేనేత కార్మికులు మనం భాస్కర్ గారు సామల విజయ్ గారు గుజ్జ లక్ష్మీనారాయణ గారు బహుజన సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత భూషణ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డివిజన్‌లో కోళ్లకు హెచ్పిఎఐ సోకలేదు

## పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 13:-** హెచ్పిఎఐ (హైలీ పాతోజెనిక్ ఏవియన్ ఇన్ ఫ్లూ ఎంజా) సంబంధించిన లక్షణాలు మిర్యాలగూడ డివిజన్లోని పౌల్ట్రీ ఫార్మ్ ల కనిపించ లేదనీ, ఆందోళన వద్దని మిర్యాలగూడ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, మిర్యాలగూడ పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కె.శంకర్ రావు తెలిపారు. గురువారం పశు వైద్యశాలలో విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ లోని గ్రామాల్లో కోళ్ల ఫారాలను సందర్శించి కోళ్లను ఆయా మండల పశు వైద్యాధికారులు పరిశీలించారనీ తెలిపారు. ఆయా కోళ్ల ఫారాలలోని కోళ్లకు ఎలాంటి లక్షణాలు లేవన్నారు. లక్షణాలు లేకుండా అకస్మాత్తుగా కోళ్లు ఎక్కువ సంఖ్యలో చనిపోయినట్లయితే గమనించి రైతులు దగ్గరలో ఉన్న పశువైద్యశాలలో సమాచారం ఇవ్వాలన్నారు. చనిపోయిన కోళ్లను రోడ్లపై, మైదానంలో పారివేయకుండా పూడ్చి పెట్టాలని ఆమె కోరారు. ప్రజలు భయాందోళనలకు గురికావద్దని తెలిపారు. ఆయన వెంట ఆలగడప పశు వైద్య శాల వైద్యాధికారి డాక్టర్ ఎన్. దుర్గారమాదేవి ఉన్నారు.

# ఘనంగా రంగనాయక స్వామి రథోత్సవం


## రథోత్సవంలో పాల్గొన్న దేవాలయ కమిటీ సభ్యులు



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ఫిబ్రవరి 13** భూదాన్ పోచంపల్లి మండలంలోని పెద్ద రావులపల్లి గ్రామంలో బోనీల సమేత రంగనాయక స్వామి దేవాలయం వార్షికోత్సవాల సందర్భంగా రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్ణాహుతి చక్రస్నానం కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం స్వామి వారి రథాన్ని సుందరంగా అలంకరించి ఉత్సవ అమూర్తులకు పట్టు వస్త్రాలకు ధరింపజేసి గ్రామ ప్రవీదుల గుండా రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు స్వామివారికి మంగళ నిరాజనంతో హారతులు పట్టారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక ఉత్సవాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ జడల అంజయ్య, మాజీ సర్పంచ్ మట్ట బాలమణి సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిటిసి చిలక బుచ్చయ్య, దేవాలయ వైస్ చైర్మన్ చేగురి ప్రభాకర్, ధర్మకర్తను చిన్న భక్తుని భూషణం గుర్రాల శంకర్ ఏనుగుకొండల్ రెడ్డి, పల్లె విష్ణువర్ధన్ రెడ్డి, పెద్ద బోయిన రామకృష్ణ, వర్కాల గణేష్, మరి పాల యాదయ్య, సంఘం గణేష్, మోట బాలు, పంతంగి భాను ప్రకాష్ చారి, వర్కాల బానుచందర్, ఏనుగు దర్శన్ రెడ్డి ,జడల శివ తదితరులు ఉన్నారు.

# సాగు సాగక, అప్పుల బాధతో గిరిజన రైతు ఆత్మహత్య

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 13:-** వ్యవసాయం సాగక, అప్పుల బాధ భరించ లేక గిరిజన రైతు బలవన్మరణానికి పాల్పడ్డారు. మిర్యాలగూడ మండలం ఎర్రకాలువ తండా గ్రామానికి చెందిన నానావత్ హర్య (50) తన పొలం గురువారం ఉదయం 9:30 గంటలకు వేప చెట్టుకు ఉరి వేసుకుని మరణించాడని రూరల్ ఎస్ఐ పి. లోకేశ్ తెలిపారు. లక్ష్మి మృతుడు హరియా ఇద్దరూ తమకు ఉన్న 1:10 గుంటల భూమిని వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారు. తన పొలంకి నీళ్లు సరిగా పారడం లేదని, అలాగే కొన్ని అప్పులు అయినవని, బాధపడుతూ ఉండేవాడని గురువారం ఉదయం తన బిడ్డకు ఫోన్ చేసి ఆమెను చూడాలని ఉన్నదని ఇంటికి రమ్మని చెప్పి పొలం వద్దకు ఉదయం 9:30 గంటల తర్వాత వెళ్లి వేప చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబానికి అప్పగించామన్నారు.



# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డి గెలిపించాలి

## బిజెపి నేతలు కాసం, నాగం



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 13:-** ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డి గెలుపు కోసం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డిలు మిర్యాలగూడ నియోజకవర్గం పార్టీ కార్యకర్తల సమావేశం నాగార్జున కళాశాలలో గురువారం నిర్వహించి గెలుపు కోసం దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా కాసం వేంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అములుకు, జిఓ నంబర్ 317 బాధితులకు తమ స్థానిక జిల్లాలకు తీసుకరావడం, హెల్త్ కార్డులు, కారుణ్య నియామకాలు చేపట్టాలి, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, పీజీ, వైద్య కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి,విద్యార్థుల మధ్యాహ్న భోజనము అందించడానికి నిరంతరం పోరాటం చేసి తగు న్యాయం చేయాలంటే నిబద్ధత గల బీజేపీ పార్టీ అభ్యర్థి సర్వోత్తం రెడ్డి గెలుపు కోసం మొదటి ప్రాధాన్యత ఓటును స్థానిక ఉపాధ్యయులు వీరారెడ్డికి ఓటును అభ్యర్థించి వేయాలని కోరారు ఈ సందర్భంగా వారు ప్రభుత్వ ఈ కార్యక్రమంలో %మీాజ% జిల్లా ఎన్నికల ఇంచార్జి పాపయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, ఆర్.పురుషోత్తం రెడ్డి, చిలుకూరి శ్యామ్, పోరెడ్డి శ్రీను, బంటు సైదులు, కర్నాటి ప్రభాకర్, నాగిరెడ్డి, సరిత, బంటు గిరి, వెంకరమణ పాల్గొన్నారు

# మిర్యాలగూడ సబ్ డివిజన్ కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేసిన డిఎస్పి రాజశేఖర్రాజు

**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 14:-** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక క్లియో స్పోర్ట్స్ ఎరేనా స్టేడియంలో గురువారం కబడ్డీ క్రీడల్లో గెలుపొందిన విజేతలైన టీంలకు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు బహుమతులు అందజేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలకు మేరకు మిషన్ పరివర్తన్ - యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోలీస్ సబ్ డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలలో 12 జట్లు పాల్గొనగా ప్రథమ బహుమతిని మిర్యాలగూడ టీం గెలుపొందగా, రన్నర్ అప్ గా పెద్దవుర టీం ద్వితీయ బహుమతిని కైవసం చేసుకోగా అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఇదే క్రీడా స్ఫూర్తితో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొంది మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు పి. నాగార్జున,కె.వీరబాబు,జనార్ధన్,ఎస్ఐలుపి.లోకేష్,సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, హరీప్రెడ్డి,గోపాల్రావు,చల్లా శ్రీనివాస్‌యాదవ్,రాంబాబు, శ్రీనివాస్,పిడిలు వెంకటేశ్వర్లు,వెంకటరత్నం,శ్రీనివాస్,రాంబాబు పాల్గొన్నారు.



